ఆరోగ్య వ్యవస్థ మెరుగుదలకు దార్శనిక నాయకత్వం అవసరం: గవర్నర్ జిష్ణుదేవ్



డాక్టర్ వరుణ్ ఖన్నాకు 'విజనరీ హెల్త్‌కేర్ సీఈఓ' అవార్డును అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

బంజారాహిల్స్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): భారత ఆరోగ్య వ్యవస్థ మరింత మెరుగుపడాలంటే దార్శనిక నాయకత్వం కీలకమని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్ ఇండియా(ఏహెచ్‌పీఐ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్‌లో 'హైటెక్ హెల్త్‌కేర్ యుగంలో నాయకత్వం' అనే అంశంపై నిర్వహిస్తున్న సదస్సు రెండోరోజైన శనివారంతో ముగిసింది. చివరి రోజున ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నాకు 'విజనరీ హెల్త్ కేర్ సీఈఓ' అవార్డు అందజేశారు. ఆరోగ్య సంరక్షణలో సేవా భావం ముఖ్యమని ఈ రంగాన్ని ఎప్పుడు కూడా వ్యాపార ధోరణితో చూడవద్దన్నారు. కార్యక్రమంలో ఏహెచ్‌పీఐ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ అలెగ్జాండర్‌థామస్, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎం.ఐ. సహదుల్లా, హెల్త్ పాలసీ కమిటీ చైర్మన్ విశాల్ బాలి, డైరెక్టర్ జనరల్ డాక్టర్ గిర్ధర్ జె. గ్యాని తదితరులు పాల్గొన్నారు.

భారీగా అక్రమ మద్యం పట్టివేత

- 585 మంది బాటిళ్లు స్వాధీనం.. విలువ రూ. 21.80 లక్షలు

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): హైదారాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్(ఎన్‌పీడీ) కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు వివిధ ప్రాంతాల్లో శనివారం విస్తృత దాడులు నిర్వహించారు. ఇందులో రూ. 21.80లక్షల విలువైన 585 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నాయి. పహాడీషరీఫ్ పరిధిలో ఉన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్‌తో పాటుసీఐలు సుభాష్ చందర్, బాలరాజులు, ఎస్సై ప్రత్యేక టీమ్‌గా రంగంలోకి దిగి వాహనాల తనిఖీలు చేసి గోవా, ఢిల్లీ, హర్యానా నుంచి విచ్చలవిడిగా సరఫరా అవుతున్న 449 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నాయి. వీటి విలువ రూ. 15 లక్షలు ఉంటుంది. ధూల్‌పేట్‌లో హైదరాబాద్ డీటీఎఫ్ సీఐ శిరిష, ధూల్‌పేట్ సీఐ గోపాల్ సిబ్బంది కలిసి 72 మద్యం బాటిళ్లను ఒక ఇంట్లో స్వాధీనం చేసుకున్నారు. తన సిబ్బందితో కలిసి సికింద్రాబాద్ డీటీఎఫ్ సీఐ సౌజన్య టీమ్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో 47 మద్యం బాటిళ్లను, నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై చంద్రాకాంత్ సిబ్బంది పిస్తా హౌస్ ప్రాంతంలో 17 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. మొత్తం 136 బాటిళ్ల మద్యాన్ని పట్టుకున్నారు. వీటి విలువ రూ. 6.80 లక్షలుగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

నేటి నుంచి రాజీవ్ గాంధీ చాలెంజర్స్ సిరీస్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాజీవ్ గాంధీ చాలెంజర్ సిరీస్ ఉప్పల్ స్టేడియంలో సోమవారం నుంచి మూడ్రోజుల పాటు నిర్వహించనున్నామని, ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా క్రీడా మంత్రి వాకిటి శ్రీహరిని డిఫెరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ (డీఏసీఏహెచ్) ఆహ్వానించింది. సచివాలయంలో శ్రీహరిని డీఏసీఏహెచ్ అధ్యక్షుడు సురేందర్ అగర్వాల్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

శేషుబాబు, శిరీష స్మారక పురస్కారాల ప్రదానం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ గాయని మర్సకోల కళావతికి తోట శేషుబాబు, యువ కవి సల్వాది గోవర్దన్‌కు దాసరి శిరీష పురస్కారాలను నిర్వాహకురాలు అపర్ణ తోట ప్రదానం చేశారు. శనివారం బంజారాహిల్స్ లామాకాన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రచయిత్రి అపర్ణ తోట యేటా తన తల్లిదండ్రులు దాసరి శిరీష, తోట శేషుబాబు స్మారకంగా ప్రత్యామ్నాయ కళా, సాహిత్య రంగాలలో పని చేస్తున్న వారిని గుర్తించి పురస్కారం ప్రదానం చేయడం అభినందనీయమని సాహిత్య విమర్శకుడు ఏకే ప్రభాకర్ అన్నారు. సల్వాది గోవర్దన్ రాసిన "మా అమ్మ కట్టెలకి పోయింది - నేనైతే గుడ్డోన్ని" కవితా సంపుటిని సినీ రచయిత్రి పింగళి చైతన్య పరిచయం చేశారు.

మాదకద్రవ్యాల నిర్మూలన బాధ్యత అందరిది

మంత్రి జూపల్లి కృష్ణారావు


మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

ముషీరాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల నిర్మూలన బాధ్యత అందరిదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మగ్దూమ్ భవన్.. రాజ్ బహదూర్ గౌర్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్య మండలి నిర్వహిస్తున్న మాదకద్రవ్యాలతో కలిగే ప్రమాదాల గురించి అవగాహన కలిగించే కళారూపాల వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ ప్రజానాట్య మండలి నాటక బృందం మాదకద్రవ్యాల నివారణ, అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల వద్ద తమ కళారూపాలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణి శంకర్ తదితరులు పాల్గొన్నారు

నాటకీయతకు ఆధునిక రూపం.. చంద్రశేఖర్ కథలు

సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కె.శ్రీనివాస్


మ్యాజిక్ ఇఫ్ కథల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్

బర్కత్‌పుర, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రచయిత చంద్రశేఖర్ కథలు నాటకీయతను ఆధునిక రూపంలో పరిచయం చేశాయని సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కె.శ్రీనివాస్ అన్నారు. నాటక రంగానికి చెందిన రచయితగా పేరు సంపాదించి విభిన్న రూపంలోని కథలను పొందుపరిచారన్నారు. శనివారం రాత్రి బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఇండ్ల చంద్రశేఖర్ రచించిన మ్యాజిక్ ఇఫ్ కథల పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. చంద్రశేఖర్ భిన్నమైన కథలను సేకరించారని అన్నారు. చంద్రశేఖర్ రచించిన మరో కథల పుస్తకం బోరచెక్క పుస్తకాన్ని కవి సిద్ధార్థ ఆవిష్కరించి మాట్లాడారు. కథలు ఎంత బాగా చదివితే కవిత్వం అంతా బాగా ఉంటుందన్నారు. ఆవిష్కరణ సభకు ప్రముఖ రచయిత కోయి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రాంచంద్రరెడ్డి, ఆదిత్య కొర్రపాటి, కథల పుస్తకాల రచయిత చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నియామకంపై రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ నియామకంపై కోర్టుల స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం.. రాజ్యాంగపరమైన అవకతవక అని షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసింది. సుప్రీం కోర్టు, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన స్పష్టమైన, బైండింగ్ ఆదేశాలున్నప్పటికీ ఇప్పటివరకు నియామక ప్రక్రియపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని పేర్కొంది. ఇది కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడం "న్యాయవ్యవస్థ అధికారం, న్యాయపాలనపై దెబ్బ" అని సోషల్ జస్టిస్ డైరెక్టర్, జాతీయ అధ్యక్షుడు హిదాయత్ అలీ మిర్జా, డైరెక్టర్, చైర్మన్ షబ్బీర్ అలీ మీర్జాలు తెలిపారు.

ఒక్కరోజు శిక్షణ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ లిటరసీ, ప్రొఫెషనల్ మెలకువలపై 20 మంది ఉద్యోగార్థులకు జీహెచ్‌ఎంసీలో శనివారం ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. క్వియర్ బంధు అనే స్వచ్ఛంద సంస్థతో కలిసి వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్ (1ఎం1బీ) సహకారంతో వివిధ నైపుణ్యానికి సంబంధించిన అంశాలను తెలిపారు. శిక్షణ పొందిన 20 మందిలో ఆరుగురికి ఇండస్ట్రీ గుర్తింపు పొందిన సర్టిఫికెట్లు అందించారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్ (హెల్త్, ఎన్‌యూహెచ్‌ఎం) పంకజా, సూపరింటెండింగ్ ఇంజనీర్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు షురూ

పూదోటలుగా మారిన కూకట్‌పల్లి వాకిళ్లు.. వేడుకల్లో పాల్గొన్న మహిళలు, యువతులు


బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుటుంబ సభ్యులు


కూకట్‌పల్లి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బతుకమ్మతో మహిళలు, యువతులు


బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో బతుకమ్మ సంబురాలు శనివారం మొదలయ్యాయి. తీరొక్క పూలతో అంగరంగ వైభవంగా తీర్చిదిద్దిన బతుకమ్మలు కొలువుదీరాయి. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను అలంకరించారు. సాయంత్రం బతుకమ్మలను ఆంజనేయ స్వామి దేవాలయం వద్దకు తెచ్చి ఉయ్యాల పాటలతో హోరెత్తించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ బతుకమ్మల చుట్టూ మహిళలు తిరుగుతూ చప్పట్లు చరుస్తూ కోలాహలంగా పండుగను జరుపుకున్నారు. బతుకమ్మ పండుగకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గ ప్రజలందరికి కృష్ణారావు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.


బతుకమ్మలతో డిగ్రీ కళాశాల ఉద్యోగులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బీఏ, బీకాం, బీఎస్ గ్రూపులుగా పూలతో పేర్చిన బతుకమ్మలను గద్దె దగ్గరకు తీసుకొచ్చారు. ప్రిన్సిపాల్ డా.చందన పూజ అనంతరం ఉద్యోగులు ఆడిపాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు అద్దం పట్టేలా బతుకమ్మలను తయారు చేశారని ఉద్యోగులను ప్రిన్సిపాల్ కొనియాడారు.


మూసాపేట పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్‌తో విద్యార్థులు

ప్రజలకు అందుబాటులో ఉంటా: ఎంపీ ఈటల


శ్రీసాయిసాగర్ ఎంక్లేవ్‌లో అధికారులతో కలిసి పర్యటిస్తున్న ఎంపీ రాజేందర్

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శ్రీసాయిసాగర్ ఎంక్లేవ్‌లో శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ, భారీ వర్షాలతో నాలాలో పేరుకుపోయిన మురుగు తొలగించాలని, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నానన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు వారికి అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్, బోయినపల్లి ఎలక్ట్రికల్ డీఈ(ఆపరేషన్) గోపాల్ రావు, స్ట్రీట్‌లైట్స్ డీఈ స్వప్న, కంటోన్మెంట్ సీఈఓతో ఫోన్‌లో మాట్లాడి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. గౌరీనగర్‌లో 300ఎంఎం డయా శీవరేజ్ పైపులైన్ పనుల నిమిత్తం ఎంపీ నిధుల నుంచి రూ.20లక్షలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓల్డుబోయినపల్లి డివిజన్ నాయకుడు తిరుపతియాదవ్, కూకట్‌పల్లి సర్కిల్ ఈఈ గోవర్ధన్‌గౌడ్, జలమండలి జీఎం హరీశ్ శంకర్, సీనియర్ నాయకుడు చంద్రశేఖర్‌యాదవ్, మాణిక్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, శేఖర్, అజయ్, కపిల్, మహిళా నాయకురాలు సుజాత, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు భార్గవ్ పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతపై అవగాహన కలిగి ఉండాలి


రోబోటిక్ టెక్నాలజీ వర్క్‌షాప్‌లో పాల్గొన్న జేఎన్‌టీయూ వీసీ, ప్రిన్సిపాల్ తదితరులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతికతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని డైమెన్షన్ రోబోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ అన్నారు. వ్యవసాయం, నిఘా, మైనింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో డ్రోన్, రోబోటిక్స్ టెక్నాలజీలలో తాజా పురోగతులపై జేఎన్‌టీయూలో శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ (ఈడీసీ), ఐఈఈఈ స్టూడెంట్ చాప్టర్ సంయుక్తంగా నిర్వహించిన వర్క్‌షాప్‌లో హరీశ్ మాట్లాడారు. డ్రోన్ టెక్నాలజీ సహకారంతో వ్యవసాయంలో మందుల పిచికారి, నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన సహకారం అందించవచ్చన్నారు. సామాజిక సమస్యలను పరిష్కరించేందుకు డ్రోన్, రోబోటిక్ రంగాల్లో ఆధునిక సాంకేతికతలపై విద్యార్థులు అధ్యయనం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్‌రెడ్డి, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, ఈడీసీ సమన్వయకర్త నాగసుజాత, ఈఈఈ విభాగాధిపతి పణిశ్రీ, ఇతర సీనియర్ ప్రొఫెసర్లు, వర్సిటీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో ఇంటర్నల్ హ్యాకథాన్..

జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీలో శనివారం ఇంటర్నల్ హ్యాకథాన్ నిర్వహించారు. కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హ్యాకథాన్‌లో మొత్తం 76 బృందాల నుంచి 456 మంది విద్యార్థులు పాల్గొన్నారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లో పాల్గొనే వారిని శక్తివంతం చేయడానికి, నిపుణుల నేతృత్వంలోని ఇండక్షన్ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రొఫెసర్ హేమలత తెలిపారు.

పేదలకు కాంగ్రెస్ అండ

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్


లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకుడు రమేశ్

ఫతేనగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా ఉంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. ఫతేనగర్ డివిజన్‌లో ఇద్దరికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం ఆయన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. అనంతరం రమేశ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇవ్వడం సంతోషగా ఉందని రమేశ్ అన్నారు. అనంతరం ఐడీపీఎల్ టౌన్‌షిప్‌లో నీటి సమస్యపై కాలనీ వాసులు రమేశ్‌కు తెలిపారు. స్పందించిన ఆయన వాటర్‌వర్క్స్ ఎండీ అశోక్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి కాలనీకి నీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. దీంతో అధికారులు కాలనీవాసులకు నీటిని సరఫరా చేశారు. రమేశ్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం..

కల్యాణ్‌నగర్‌లో నాలా సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్ అన్నారు. హైడ్రా, సీవరేజీ, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి సమస్యపై చర్చిస్తున్నామని చెప్పారు. ముంపు ప్రాంతాల ప్రజలు భయపడాల్సిన పని లేదని, ఏదైనా సమస్య వస్తే వెంటనే తనకు సమాచారం అందించాలని కాలనీవాసులకు సూచించారు.

రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 25, వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 45, బజ్జీమిర్చి 35, కాకరకాయ 38, బీరకాయ 38, క్యాబేజీ 18, బీన్స్ 48, క్యారెట్ 55, గోబిపువ్వు 25, దొండకాయ 35, చిక్కుడు కాయ 50, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 33, క్యాప్సికం 50, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 22, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 10-12, పచ్చిబఠాణి 115, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, పర్వల్ రూ.60, లోబా 40 పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

శభాష్ శ్రీకాంత్

- క్యాబ్ డ్రైవర్‌ను అభినందించిన సీపీ అవినాష్ మహంతి


క్యాబ్ డ్రైవర్ శ్రీకాంత్‌తో సీపీ అవినాష్ మహంతి

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ హత్య కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన క్యాబ్ డ్రైవర్ శ్రీకాంత్‌ను సీపీ అవినాష్ మహంతి అభినందించారు. ఈ సందర్భంగా శనివారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో క్యాబ్ డ్రైవర్‌కు రూ.20వేల క్యాష్ ప్రైజ్ అందజేశారు. అదే విధంగా కూకట్‌పల్లి పీఎస్ ఎస్‌హెచ్‌వో కేవీ సుబ్బారావు, బాలానగర్ సీసీఎస్ బృందాన్ని సీపీ అభినందించి క్యాష్ రివార్డ్ అందజేశారు.

నిందితులను పట్టుకుంది ఇలా..

రేణు అగర్వాల్‌ను హత్య చేసిన నిందితులు రోషన్, హర్ష స్వరాష్ట్రమైన జార్ఖండ్‌కు క్యాబ్‌లో పరారయ్యారు. నిందితులు జార్ఖండ్ రాజధాని రాంచీ వెళ్లేందుకు క్యాబ్ బుక్ చేసుకున్నారు. మజీద్‌బండలోని ఓయో రూమ్ వద్దకు వచ్చి రూ.33 వేలకు బేరం కుదుర్చుకున్నారు. కారు బుక్ చేసిన కాజల్ యూపీఐ ద్వారా రూ.25వేలను డ్రైవర్ శ్రీకాంత్‌కు పంపించింది. కారులో ఉన్న నిందితులు క్యాబ్ డ్రైవర్ శ్రీకాంత్ ఫోన్ ద్వారా వేర్వేరు నంబర్లకు మూడు సార్లు ఫోన్ చేసి మాట్లాడారు. రాత్రంతా క్యాబ్‌లో కూర్చున్న ఇద్దరూ మద్యం తాగారు. ఇదేంటి అని అడిగితే ఏం చెప్పమంటావ్.. మా అమ్మకు బాగోలేదని కాస్త బాధపడుతూ చెప్పారు. దీంతో శ్రీకాంత్ కారు ఎక్కడా ఆపకుండా నడిపించి మరుసటి రోజు రాత్రి 9.30 గంటల సమయంలో రాంచీకి చేర్చాడు. మిగిలిన రూ.8వేలను రెండు వేర్వేరు ఖాతాల ద్వారా పంపారు. తిరుగు ప్రయాణంలో సుమారు 200 కి.మీ. వచ్చిన తర్వాత నిద్ర రావడంతో డ్రైవర్ శ్రీకాంత్ పడుకున్నాడు. నిద్రలేచిన తర్వాత ఇన్‌స్టాలో హత్య గురించి తెలుసుకున్నాడు. వెంటనే నిందితుల గురించి కారు యజమాని సునీల్‌కు సమాచారమందించాడు. కారు యజమాని ఇచ్చిన సమాచారంతో పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు.

భయం భయంగానే గడిపా

జార్ఖండ్ అంటే కాస్త భయం వేసింది. కానీ రూ.7వేలు బత్తా ఇస్తామని చెప్పడంతో వెళ్లాను.కారులో ఉన్న ఇద్దరి గురించి కనీసం నాకు ఏమాత్రం డౌట్ రాలేదు. నాతో మంచిగానే మాట్లాడారు. నేను ఎప్పుడైతే హత్య గురించి ఇన్‌స్టాగ్రాంలో చూశానో అప్పటి నుంచి భయంతో వణికిపోతూనే ఉన్నా. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు పిలిచి అభినందించడం జీవితంలో మర్చిపోలేను.

- శ్రీకాంత్, క్యాబ్ డ్రైవర్

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి: సీఈ పాండ్య

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు టీజీఎస్‌పీడీసీఎల్ రంగారెడ్డి జోన్ సీఈ పాండ్య తెలిపారు. బస్తీబాట కార్యక్రమంలో భాగంగా శనివారం బాలాజీనగర్ సెక్షన్ పరిధిలో ఏఈ భీమాలింగప్పతో కలిసి సీఈ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. విద్యుత్ వినియోగదారులు 24/7 ఎఫ్‌వోసీ (ఫ్యూజ్ ఆఫ్ కాల్)లో 8712469625లో సంప్రదించవచ్చన్నారు.

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ: ప్రిన్సిపాల్ వెంకటయ్య

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య అన్నారు. శనివారం కళాశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువుతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అన్నారు. పిల్లలు ఎలా చదువుతున్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ సూచించారు.

బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయండి

బాలానగర్/ఫతేనగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్పొరేటర్లు ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీష్‌గౌడ్‌లు కోరారు. శనివారం వారు మాట్లాడుతూ, నేటి నుంచి బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతున్నాయని చెప్పారు. బాలానగర్ డివిజన్‌ను చెందిన మహిళలు బాలానగర్ కనకదుర్గా ఆలయం ఎదురుగా ఉన్న రోడ్డులో, ఫతేనగర్ డివిజన్‌కు చెందిన మహిళలు గౌతమీనగర్ నుంచి ఫతేనగర్ వెళ్లే దారిలో ఉన్న బతుకమ్మ రోడ్డుకు సాయంత్రం ఆరు గంటలకు రావాలని సూచించారు. అనంతరం కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి బతుకమ్మ రోడ్డులో వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు భిక్షపతి, కరుణాకర్, సాయినాథ్‌గౌడ్, శ్రావణ్, వీరేశం, సురేందర్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలి

- బాలానగర్ సీఐ నర్సింహ రాజు


సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఐ నర్సింహ రాజు

బాలానగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు ముందుకు రావాలని బాలానగర్ సీఐ నర్సింహ రాజు కోరారు. గౌతమీనగర్ హనుమాన్ ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. దేవీ నవరాత్రి వేడుకల సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని గౌతంనగర్, రాజుకాలనీ, పద్మానగర్ ఫేస్-1కాలనీలలో కమ్యూనిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేసి శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని కాలనీ వాసులకు సీఐ సూచించారు. ఎస్‌ఐలు మహ్మద్ హాజీమియా, సరితారెడ్డి పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలి

- ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ శ్రీనివాస్

అల్లాపూర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ పూర్మశెట్టి శ్రీనివాస్ అన్నారు. శనివారం గాయత్రి నగర్‌లో విజయ దశమి ఉత్సవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు భక్తి, కుటుంబ విలువలు, సమాజ శ్రేయస్సు, భజన ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణ, నాగరికత, ధర్మరక్షణ తదితర అంశాలపై ప్రసగించారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

- జనసేన పార్టీ నాయకులు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గూడ్స్ షెడ్ రోడ్డులో డివైడర్ లేకపోవడంతో రోజూ ప్రమాదాలు జరుగుతున్నాయని జనసేన పార్టీ నాయకులు నాగేంద్ర, వెంకటేశ్వర్‌రావులు అన్నారు. ఈ మేరకు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కూకట్‌పల్లి సర్కిల్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జడ్సీ అపూర్వ్ చౌహాన్‌కు జనసేన నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, మూసాపేట గూడ్స్‌షెడ్ రోడ్డులో ప్రతి రోజు వేలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయని, డివైడర్లు లేక, వేగంగా వస్తున్న వాహనాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గూడ్స్ షెడ్ రోడ్డులో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను వారు కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శంకర్, మహేశ్, సూర్య, రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు అందించాలి


కార్పొరేటర్ నర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న దివ్యాంగుల సంఘం సభ్యులు

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించాలని దివ్యాంగుల సంఘం సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఓల్డుబోయినపల్లి డివిజన్‌కు చెందిన ఎమ్మార్పీఎస్, దివ్యాంగుల సంఘం సభ్యులు శనివారం కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పెన్షన్ మంజూరు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు కార్పొరేటర్‌కు విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ కూకట్‌పల్లి సీనియర్ నాయకుడు మధుకర్‌మాదిగ, ఉపాధ్యక్షుడు నర్సింహ, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య వ్యవస్థ మెరుగుదలకు దార్శనిక నాయకత్వం అవసరం: గవర్నర్ జిష్ణుదేవ్



డాక్టర్ వరుణ్ ఖన్నాకు 'విజనరీ హెల్త్‌కేర్ సీఈఓ' అవార్డును అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

బంజారాహిల్స్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): భారత ఆరోగ్య వ్యవస్థ మరింత మెరుగుపడాలంటే దార్శనిక నాయకత్వం కీలకమని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్ ఇండియా(ఏహెచ్‌పీఐ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్‌లో 'హైటెక్ హెల్త్‌కేర్ యుగంలో నాయకత్వం' అనే అంశంపై నిర్వహిస్తున్న సదస్సు రెండోరోజైన శనివారంతో ముగిసింది. చివరి రోజున ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నాకు 'విజనరీ హెల్త్‌కేర్ సీఈఓ' అవార్డు అందజేశారు. ఆరోగ్య సంరక్షణలో సేవా భావం ముఖ్యమని ఈ రంగాన్ని ఎప్పుడు కూడా వ్యాపార ధోరణితో చూడవద్దన్నారు. కార్యక్రమంలో ఏహెచ్‌పీఐ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ అలెగ్జాండర్‌థామస్, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎం.ఐ. సహదుల్లా, హెల్త్ పాలసీ కమిటీ చైర్మన్ విశాల్ బాలి, డైరెక్టర్ జనరల్ డాక్టర్ గిర్ధర్ జె.గ్యాని పాల్గొన్నారు.

భారీగా అక్రమ మద్యం పట్టివేత

● రూ. 21.80 లక్షల విలువైన 585 మద్యం బాటిళ్లు స్వాధీనం

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): హైదారాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్(ఎన్‌పీడీ) కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు వివిధ ప్రాంతాల్లో శనివారం విస్తృత దాడులు నిర్వహించారు. ఇందులో రూ. 21.80లక్షల విలువైన 585 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నాయి. పహాడీషరీఫ్ పరిధిలో ఉన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్‌తో పాటుసీఐలు సుభాష్ చందర్, బాలరాజులు, ఎస్సై ప్రత్యేక టీమ్‌గా రంగంలోకి దిగి వాహనాల తనిఖీలు చేసి గోవా, ఢిల్లీ, హర్యానా నుంచి విచ్చలవిడిగా సరఫరా అవుతున్న 449 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నాయి. వీటి విలువ రూ. 15 లక్షలు ఉంటుంది. ధూల్‌పేట్‌లో హైదరాబాద్ డీటీఎఫ్ సీఐ శిరిష, ధూల్‌పేట్ సీఐ గోపాల్ సిబ్బంది కలిసి 72 మద్యం బాటిళ్లను ఒక ఇంట్లో స్వాధీనం చేసుకున్నారు. తన సిబ్బందితో కలిసి సికింద్రాబాద్ డీటీఎఫ్ సీఐ సౌజన్య టీమ్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో 47 మద్యం బాటిళ్లను, నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై చంద్రాకాంత్ సిబ్బంది పిస్తా హౌస్ ప్రాంతంలో 17 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. మొత్తం 136 బాటిళ్ల మద్యాన్ని పట్టుకున్నారు. వీటి విలువ రూ. 6.80 లక్షలుగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

నేటి నుంచి రాజీవ్ గాంధీ చాలెంజర్స్ సిరీస్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాజీవ్ గాంధీ చాలెంజర్ సిరీస్ ఉప్పల్ స్టేడియంలో సోమవారం నుంచి మూడ్రోజుల పాటు నిర్వహించనున్నామని, ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా క్రీడా మంత్రి వాకిటి శ్రీహరిని డిఫెరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ (డీఏసీఏహెచ్) ఆహ్వానించింది. సచివాలయంలో శ్రీహరిని డీఏసీఏహెచ్ అధ్యక్షుడు సురేందర్ అగర్వాల్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

శేషుబాబు, శిరీష స్మారక పురస్కారాల ప్రదానం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ గాయని మర్సుకోల కళావతికి తోట శేషుబాబు, యువ కవి సల్వాది గోవర్ధన్‌కు దాసరి శిరీష పురస్కారాలను నిర్వాహకురాలు అపర్ణ తోట ప్రదానం చేశారు. శనివారం బంజారాహిల్స్ లామాకాన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రచయిత్రి అపర్ణ తోట యేటా తన తల్లిదండ్రులు దాసరి శిరీష, తోట శేషుబాబు స్మారకంగా ప్రత్యామ్నాయ కళా, సాహిత్య రంగాలలో పని చేస్తున్న వారిని గుర్తించి పురస్కారం ప్రదానం చేయడం అభినందనీయమని సాహిత్య విమర్శకుడు ఏకే ప్రభాకర్ అన్నారు. సల్వాది గోవర్ధన్ రాసిన "మా అమ్మ కట్టెలకి పోయింది - నేనైతే గుడ్డోన్ని" కవితా సంపుటిని సినీ రచయిత్రి పింగళి చైతన్య పరిచయం చేశారు.

మాదకద్రవ్యాల నిర్మూలన బాధ్యత అందరిది

● మంత్రి జూపల్లి కృష్ణారావు


మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

ముషీరాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల నిర్మూలన బాధ్యత అందరిదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మగ్ధూమ్ భవన్.. రాజ్ బహదూర్ గౌర్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్య మండలి నిర్వహిస్తున్న మాదకద్రవ్యాలతో కలిగే ప్రమాదాల గురించి అవగాహన కలిగించే కళారూపాల వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ ప్రజానాట్య మండలి నాటక బృందం మాదకద్రవ్యాల నివారణ, అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల వద్ద తమ కళారూపాలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణి శంకర్ తదితరులు పాల్గొన్నారు

నాటకీయతకు ఆధునిక రూపం.. చంద్రశేఖర్ కథలు

● సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కె.శ్రీనివాస్


మ్యాజిక్ ఇఫ్ కథల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్

బర్కత్‌పుర, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రచయిత చంద్రశేఖర్ కథలు నాటకీయతను ఆధునిక రూపంలో పరిచయం చేశాయని సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కె.శ్రీనివాస్ అన్నారు. నాటక రంగానికి చెందిన రచయితగా పేరు సంపాదించి విభిన్న రూపంలోని కథలను పొందుపరిచారన్నారు. శనివారంరాత్రి బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఇండ్ల చంద్రశేఖర్ రచించిన మ్యాజిక్ ఇఫ్ కథల పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. చంద్రశేఖర్ భిన్నమైన కథలను సేకరించారని అన్నారు. చంద్రశేఖర్ రచించిన మరో కథల పుస్తకం బోరచెక్కు పుస్తకాన్ని కవి సిద్ధార్థ ఆవిష్కరించి మాట్లాడారు. కథలు ఎంత బాగా చదివితే కవిత్వం అంతా బాగా ఉంటుందన్నారు. ఆవిష్కరణ సభకు ప్రముఖ రచయిత కోయి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రాంచంద్రరెడ్డి, ఆదిత్య కొర్రపాటి, కథల పుస్తకాల రచయిత ఇండ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నియామకంపై రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ నియామకంపై కోర్టుల స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం.. రాజ్యాంగపరమైన అవకతవక అని షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసింది. సుప్రీం కోర్టు, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన స్పష్టమైన, బైండింగ్ ఆదేశాలున్నప్పటికీ ఇప్పటివరకు నియామక ప్రక్రియపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని పేర్కొంది. ఇది కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడం "న్యాయవ్యవస్థ అధికారం, న్యాయపాలనపై దెబ్బ" అని సోషల్ జస్టిస్ డైరెక్టర్, జాతీయ అధ్యక్షుడు హిదాయత్ అలీ మిర్జా, డైరెక్టర్, చైర్మన్ షబ్బీర్ అలీ మీర్జాలు తెలిపారు.

డిజిటల్ లిటరసీపై ఒక్కరోజు శిక్షణ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ లిటరసీ, ప్రొఫెషనల్ మెలకువలపై 20 మంది ఉద్యోగార్థులకు జీహెచ్‌ఎంసీలో శనివారం ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. క్వియర్ బంధు అనే స్వచ్ఛంద సంస్థతో కలిసి వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్ (1ఎం1బీ) సహకారంతో వివిధ నైపుణ్యానికి సంబంధించిన అంశాల గురించి తెలిపారు. శిక్షణ పొందిన 20 మందిలో ఆరుగురికి ఇండస్ట్రీ గుర్తింపు పొందిన సర్టిఫికెట్లు అందించారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్ (హెల్త్, ఎస్‌యూహెచ్‌ఎం) పంకజా, సూపరింటెండింగ్ ఇంజనీర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న దుర్గాదేవి విగ్రహాలు

● శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో విగ్రహాల తయారీ
● తుదిమెరుగులు దిద్దుతున్న కళాకారులు
● వేడుకల నిర్వహణకు పలు ప్రాంతాల్లో భారీ ఏర్పాట్లు


విక్రయాలకు సిద్ధంగా ఉన్న దుర్గాదేవి విగ్రహాలు

ఖైల్‌కాలనీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో దుర్గాదేవి విగ్రహాలు రూపుదిద్దుకుంటున్నాయి. దసరా పండుగ సందర్భంగా దుర్గాదేవి అమ్మవారిని 9రోజుల పాటు వివిధ రూపాల్లో అలంకరించి పూజలు చేయనున్నారు. దేవాలయాల్లో మాత్రమే కాకుండా కాలనీల్లోని ప్రధాన కూడళ్లలో మండపాలు నిర్మించి అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు,ఉత్సవాలు చేస్తారు. ఇందుకోసం శివారు ప్రాంతాల్లో దుర్గాదేవి విగ్రహాలు సుందరంగా తయారవుతున్నాయి. మియాపూర్, అశోక్‌నగర్, బీహెచ్‌ఈఎల్ శివారు ప్రాంతాల్లో జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్న డేరాల్లో పలువురు చేతివృత్తి కళాకారులు విగ్రహాలను తయారు చేస్తున్నారు. రెండు నెలల ముందు నుంచే విగ్రహాలను తయారు చేయడం ప్రారంభించగా, ప్రస్తుతం తదిమెరుగులు దిద్దుతున్నారు. వెయ్యి రూపాయల నుంచి రూ.30వేల వరకు వివిధ రూపాల్లో



విగ్రహాలను తయారుచేసి విక్రయానికి సిద్ధం చేస్తున్నారు.

ముస్తాబవుతున్న మండపాలు..

అమ్మవారి శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా మండపాలు సుందరంగా ముస్తాబవుతున్నాయి. బీహెచ్ఈఎల్ ఎంఐజీకాలనీ, విద్యుత్‌నగర్, చందానగర్ తదితర ప్రాంతాల్లో మండపాలను ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు, అందుకు తగ్గట్టుగా సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. రంగురంగుల విద్యుత్‌దీపాలు, పుష్పాలతో మంపడాలను అలంకరించి, ఉత్సవాల కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మరోపక్క మండపాల అలంకరణ నేపథ్యంలో డెకరేషన్ వస్తువుల దుకాణాలు కిటకిటలాడుతున్నాయి.

ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ ఉత్సవాలు


బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శనివారం బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలు 9 రోజుల పాటు కొనసాగనున్నాయి. అందులో భాగంగా మొదటి రోజు ఎంగిలి బతుకమ్మ ఉత్సవాలను కొండాపూర్, మసీద్‌బండ తదితర ప్రాంతాల్లో మహిళలు వైభవంగా జరుపుకున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం నుంచి పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వేడుకలు చేసుకున్నారు. విద్యార్థులు బతుకమ్మలను అందంగా తయారు చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినులతో కలిసి కార్పొరేటర్ బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్‌చంద్రరెడ్డి, రంగారెడ్డి జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు బలవంత్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

ఖైల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీల్లో..

ఖైల్‌కాలనీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఖైల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీల్లోని పలు పాఠశాలల్లో శనివారం దేవీ శరన్నవరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ పాటలు, దాండియా నృత్యాలతో విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. అమ్మవారి వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. కాలనీలో స్పెషల్ కేర్ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కాలేజీల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్పెషల్ కేర్ పాఠశాలలో విద్యార్థులు రంగురంగుల పూలతో తయారుచేసిన బతుకమ్మతో వేడుకలను జరుపుకున్నారు. కోలాట నృత్యాలు, దాండియా తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. విద్యార్థులు దుర్గాదేవి అవతారాలు, నవరాత్రి ఉత్సవాల విశిష్టతలను పలువురు వివరించారు.


ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ఫుట్‌పాత్‌పై ఆక్రమణల తొలగింపు

మియాపూర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించామని మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ తెలిపారు. సినీటౌన్ రోడ్డు నుంచి జేపీ నగర్ రోడ్డు వరకు ఆక్రమణలు తొలగించి పాదచారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు కొనసాగుతాయని, పౌరులు సహకరించాలని కోరారు.


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన రాధేశ్యామ్ శుక్ల

'హిందీతో జాతీయ ఐక్యత'

చందానగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): హిందీ భాష దేశ ఐక్యతకు దోహదం చేస్తుందని ప్రముఖ హిందీ వక్త రాధేశ్యామ్ శుక్ల అన్నారు. చందానగర్ సుమన్ మహిళా దక్షత సమితి విద్యా సంస్థలో అధ్యక్షుడు సరోజ్ బజాజ్ ఆధ్వర్యంలో శనివారం హిందీ పక్ష వారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి రాధేశ్యామ్ శుక్ల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హిందీ కేవలం భాష మాత్రమే కాదని, భావోద్వేగాల వ్యక్తీకరణ, జాతీయ ఐక్యత, సాంస్కృతిక ఐక్యతకు సంకేతం అన్నారు.

స్కూటీని ఢీకొట్టిన కారు.. ఇద్దరి మృతి


అబ్దుల్ అహద్‌వుద్దీన్‌ఖాన్, నజీర్‌వాహద్

రాయదుర్గం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. టొలిచౌకికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మహ్మద్ అబ్దుల్ అహద్‌వుద్దీన్‌ఖాన్ (25), పాన్‌షాపు నడుకుతున్న మహ్మద్ నజీర్ వాహద్ (22) శుక్రవారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో స్కూటీపై టొలిచౌకి నుంచి దుర్గంచెరువు వైపు వెళ్తున్నారు. ఆ సమయంలో రాయదుర్గం హనుమాన్ టెంపుల్ ప్రాంతానికి చేరుకోగానే వెనుక నుంచి దూసుకువచ్చిన కారు స్కూటీని బలంగా ఢీకొట్టింది. దీంతో వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అబ్దుల్ అహద్‌వుద్దీన్‌ఖాన్ అక్కడికక్కడే మృతిచెందగా, నజీర్‌వాహద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపారు.

శభాష్ శ్రీకాంత్


సీపీ అవినాష్ మహంతితో క్యాబ్ డ్రైవర్ శ్రీకాంత్

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ హత్య కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన క్యాబ్ డ్రైవర్ శ్రీకాంత్‌ను సీపీ అవినాష్ మహంతి అభినందించారు. ఈ సందర్భంగా శనివారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో క్యాబ్ డ్రైవర్‌కు రూ.20వేలు అందజేశారు. అదే విధంగా కూకట్‌పల్లి పీఎస్ ఎస్‌హెచ్‌వో కేవీ సుబ్బారావు, బాలానగర్ సీసీఎస్ బృందాన్ని సీపీ అభినందించి క్యాష్ రివార్డ్ అందజేశారు.

నిందితులను పట్టుకుంది ఇలా..

రేణు అగర్వాల్‌ను హత్య చేసిన నిందితులు రోషన్, హర్ష స్వరాష్ట్రమైన జార్ఖండ్‌కు క్యాబ్‌లో పరారయ్యారు. నిందితులు జార్ఖండ్ రాజధాని రాంచీ వెళ్లేందుకు క్యాబ్ బుక్ చేసుకున్నారు. మజీద్‌బండలోని ఓ ఓయో రూమ్ వద్దకు వచ్చి రూ.33 వేలకు బేరం కుదుర్చుకున్నారు. కారు బుక్ చేసిన కాజల్ యూపీఐ ద్వారా రూ.25వేలను డ్రైవర్ శ్రీకాంత్‌కు పంపించింది. కారులో ఉన్న నిందితులు క్యాబ్ డ్రైవర్ శ్రీకాంత్ ఫోన్ ద్వారా వేర్వేరు నంబర్లకు మూడు సార్లు ఫోన్ చేసి మాట్లాడారు. రాత్రంతా క్యాబ్‌లో కూర్చున్న ఇద్దరూ మద్యం తాగారు. ఇదేంటి అని అడిగితే తమ తల్లికి బాగోలేదని కాస్త బాధపడుతూ చెప్పారు. దీంతో శ్రీకాంత్ కారు ఎక్కడా ఆపకుండా నడిపించి మరుసటి రోజు రాత్రి 9.30 గంటల సమయంలో రాంచీకి చేర్చాడు. మిగిలిన రూ.8వేలను రెండు వేర్వేరు ఖాతాల ద్వారా పంపారు. తిరుగుప్రయాణంలో సుమారు 200 కి.మీ. వచ్చిన తర్వాత నిద్ర రావడంతో డ్రైవర్ శ్రీకాంత్ పడుకున్నాడు. నిద్రలేచిన తర్వాత ఇన్‌స్టాలో హత్య గురించి తెలుసుకున్నాడు. వెంటనే నిందితుల గురించి కారు యజమాని సునీల్‌కు సమాచారమందించాడు. కారు యజమాని ఇచ్చిన సమాచారంతో పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు.

భయం భయంగానే గడిపా

జార్ఖండ్ అంటే కాస్త భయం వేసింది. అయితే రూ.7 వేలు బత్తా ఇస్తామని చెప్పడంతో వెళ్లాను. కారులో ఉన్న ఇద్దరి గురించి నాకు ఏమాత్రం అనుమానం రాలేదు. నాతో మంచిగానే మాట్లాడారు. నేను ఎప్పుడైతే హత్య గురించి ఇన్‌స్టాగ్రామ్‌లో చూశానో అప్పటి నుంచి భయంతో వణికిపోతూనే ఉన్నా. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు పిలిచి అభినందించడం జీవితంలో మర్చిపోలేను.

- శ్రీకాంత్, క్యాబ్ డ్రైవర్


పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

డ్రైనేజీ పైపులైన్ పనుల పరిశీలన

హైదర్‌నగర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని గోవింద్ హోటల్ చౌరస్తాలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ మరమ్మతు పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చాలా ఏళ్ల క్రితం వేసిన పైపులు కావడంతో పగిలిపోతున్నాయని, ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా అన్నిరకాల చర్యలు తీసుంటామన్నారు. జలమండలి, జీహెచ్‌ఎంసీ ట్రాఫిక్ విభాగం అధికారులు సమన్వయం చేసుకుని యూజీడీ పైపులైను పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం హరికృష్ణ, డీజీఎం నాగప్రియ, మేనేజర్ ప్రియాంక, ఏఈ శ్రావణి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ అందజేత..

మాదాపూర్ డివిజన్ ఆదిత్యనగర్ కాలనీకి చెందిన నౌసిన్ బేగంకు మంజూరైన రూ.70వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని, సీఎం సహాయనిధి ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

'ప్రధాని మోదీ నిస్వార్థ సేవ ప్రతి ఒక్కరికీ ఆదర్శం'


స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్ యాదవ్, జితేందర్ తదితరులు

మియాపూర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు జితేందర్ ఓల్డ్ హఫీజ్ పేట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోయిని మహేష్ యాదవ్ హాజరై మాట్లాడారు. ప్రధాని మోదీ నిస్వార్థ సేవ, దేశాభివృద్ధికి ఆయన పడుతున్న తపన ప్రతీ కార్యకర్తకు, ప్రతీ పౌరునికి ఆదర్శనీయమన్నారు. ప్రధాని జన్మదినాన్ని వేడుకగా కాకుండా ప్రజాసేవతో జరుపుకోవాలనే గొప్ప సంకల్పంతో బీజేపీ సేవా పక్వాడాను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమణయ్య, రవిగౌడ్, శ్రీధర్ గౌడ్, శ్రీశైలం, సత్యనారాయణ, బాబూరెడ్డి, జగన్ గౌడ్, రాజు ముదిరాజ్, సురేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య వ్యవస్థ మెరుగుదలకు దార్శనిక నాయకత్వం అవసరం: గవర్నర్ జిష్ణుదేవ్



డాక్టర్ వరుణ్ ఖన్నాకు 'విజనరీ హెల్త్‌కేర్ సీఈఓ' అవార్డును అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

బంజారాహిల్స్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): భారత ఆరోగ్య వ్యవస్థ మరింత మెరుగుపడాలంటే దార్శనిక నాయకత్వం కీలకమని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్ ఇండియా(ఏహెచ్‌పీఐ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్‌లో 'హైటెక్ హెల్త్‌కేర్ యుగంలో నాయకత్వం' అనే అంశంపై నిర్వహిస్తున్న సదస్సు రెండోరోజైన శనివారంతో ముగిసింది. చివరి రోజున ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నాకు 'విజనరీ హెల్త్‌కేర్ సీఈఓ' అవార్డు అందజేశారు. ఆరోగ్య సంరక్షణలో సేవా భావం ముఖ్యమని ఈ రంగాన్ని ఎప్పుడు కూడా వ్యాపార ధోరణితో చూడవద్దన్నారు. కార్యక్రమంలో ఏహెచ్‌పీఐ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ అలెగ్జాండర్ థామస్, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎం.ఐ. సహదుల్లా, హెల్త్ పాలసీ కమిటీ చైర్మన్ విశాల్ బాలి, డైరెక్టర్ జనరల్ డాక్టర్ గిర్ధర్ జె.గ్యాని పాల్గొన్నారు.

భారీగా అక్రమ మద్యం పట్టివేత

● రూ. 21.80 లక్షల విలువైన 585 మద్యం బాటిళ్లు స్వాధీనం

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): హైదారాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్(ఎన్‌పీడీ) కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు వివిధ ప్రాంతాల్లో శనివారం విస్తృత దాడులు నిర్వహించారు. ఇందులో రూ. 21.80లక్షల విలువైన 585 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నాయి. పహాడీషరీఫ్ పరిధిలో ఉన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్‌తో పాటుసీఐలు సుభాష్ చందర్, బాలరాజులు, ఎస్సై ప్రత్యేక టీమ్‌గా రంగంలోకి దిగి వాహనాల తనిఖీలు చేసి గోవా, ఢిల్లీ, హర్యానా నుంచి విచ్చలవిడిగా సరఫరా అవుతున్న 449 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నాయి. వీటి విలువ రూ. 15 లక్షలు ఉంటుంది. ధూల్‌పేట్‌లో హైదరాబాద్ డీటీఎఫ్ సీఐ శిరిష, ధూల్‌పేట్ సీఐ గోపాల్ సిబ్బంది కలిసి 72 మద్యం బాటిళ్లను ఒక ఇంట్లో స్వాధీనం చేసుకున్నారు. తన సిబ్బందితో కలిసి సికింద్రాబాద్ డీటీఎఫ్ సీఐ సౌజన్య టీమ్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో 47 మద్యం బాటిళ్లను, నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై చంద్రాకాంత్ సిబ్బంది పిస్తా హౌస్ ప్రాంతంలో 17 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. మొత్తం 136 బాటిళ్ల మద్యాన్ని పట్టుకున్నారు. వీటి విలువ రూ. 6.80 లక్షలుగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

నేటి నుంచి రాజీవ్ గాంధీ చాలెంజర్స్ సిరీస్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాజీవ్ గాంధీ చాలెంజర్ సిరీస్ ఉప్పల్ స్టేడియంలో సోమవారం నుంచి మూడ్రోజుల పాటు నిర్వహించనున్నామని, ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా క్రీడా మంత్రి వాకిటి శ్రీహరిని డిఫరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ (డీఏసీఏహెచ్) ఆహ్వానించింది. సచివాలయంలో శ్రీహరిని డీఏసీఏహెచ్ అధ్యక్షుడు సురేందర్ అగర్వాల్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

శేషుబాబు, శిరీష స్మారక పురస్కారాల ప్రదానం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ గాయని మర్సుకోల కళావతికి తోట శేషుబాబు, యువ కవి సల్వాది గోవర్ధన్‌కు దాసరి శిరీష పురస్కారాలను నిర్వాహకురాలు అపర్ణ తోట ప్రదానం చేశారు. శనివారం బంజారాహిల్స్ లామాకాన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రచయిత్రి అపర్ణ తోట యేటా తన తల్లిదండ్రులు దాసరి శిరీష, తోట శేషుబాబు స్మారకంగా ప్రత్యామ్నాయ కళా, సాహిత్య రంగాలలో పని చేస్తున్న వారిని గుర్తించి పురస్కారం ప్రదానం చేయడం అభినందనీయమని సాహిత్య విమర్శకుడు ఏకే ప్రభాకర్ అన్నారు. సల్వాది గోవర్ధన్ రాసిన "మా అమ్మ కట్టెలకి పోయింది - నేనైతే గుడ్డోన్ని" కవితా సంపుటిని సినీ రచయిత్రి పింగళి చైతన్య పరిచయం చేశారు.

మాదకద్రవ్యాల నిర్మూలన బాధ్యత అందరిది

● మంత్రి జూపల్లి కృష్ణారావు



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

ముషీరాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల నిర్మూలన బాధ్యత అందరిదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మగ్దూమ్ భవన్.. రాజ్ బహదూర్ గౌర్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్య మండలి నిర్వహిస్తున్న మాదకద్రవ్యాలతో కలిగే ప్రమాదాల గురించి అవగాహన కలిగించే కళారూపాల వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ ప్రజానాట్య మండలి నాటక బృందం మాదకద్రవ్యాల నివారణ, అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల వద్ద తమ కళారూపాలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణి శంకర్ తదితరులు పాల్గొన్నారు

నాటకీయతకు ఆధునిక రూపం.. చంద్రశేఖర్ కథలు

● సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కె.శ్రీనివాస్



మ్యాజిక్ ఇఫ్ కథల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్

బర్కత్‌పుర, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రచయిత చంద్రశేఖర్ కథలు నాటకీయతను ఆధునిక రూపంలో పరిచయం చేశాయని సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కె.శ్రీనివాస్ అన్నారు. నాటక రంగానికి చెందిన రచయితగా పేరు సంపాదించి విభిన్న రూపంలోని కథలను పొందుపరిచారన్నారు. శనివారంరాత్రి బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఇండ్ల చంద్రశేఖర్ రచించిన మ్యాజిక్ ఇఫ్ కథల పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. చంద్రశేఖర్ భిన్నమైన కథలను సేకరించారని అన్నారు. చంద్రశేఖర్ రచించిన మరో కథల పుస్తకం బోరచెక్కు పుస్తకాన్ని కవి సిద్ధార్థ ఆవిష్కరించి మాట్లాడారు. కథలు ఎంత బాగా చదివితే కవిత్వం అంతా బాగా ఉంటుందన్నారు. ఆవిష్కరణ సభకు ప్రముఖ రచయిత కోయి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రాంచంద్రరెడ్డి, ఆదిత్య కొర్రపాటి, కథల పుస్తకాల రచయిత ఇండ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నియామకంపై రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ నియామకంపై కోర్టుల స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం.. రాజ్యాంగపరమైన అవకతవక అని షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసింది. సుప్రీం కోర్టు, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన స్పష్టమైన, బైండింగ్ ఆదేశాలున్నప్పటికీ ఇప్పటివరకు నియామక ప్రక్రియపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని పేర్కొంది. ఇది కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడం "న్యాయవ్యవస్థ అధికారం, న్యాయపాలనపై దెబ్బ" అని సోషల్ జస్టిస్ డైరెక్టర్, జాతీయ అధ్యక్షుడు హిదాయత్ అలీ మిర్జా, డైరెక్టర్, చైర్మన్ షబ్బీర్ అలీ మీర్జాలు తెలిపారు.

డిజిటల్ లిటరసీపై ఒక్కరోజు శిక్షణ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ లిటరసీ, ప్రొఫెషనల్ మెలకువలపై 20 మంది ఉద్యోగార్థులకు జీహెచ్‌ఎంసీలో శనివారం ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. క్వియర్ బంధు అనే స్వచ్ఛంద సంస్థతో కలిసి వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్ (1ఎం1బీ) సహకారంతో వివిధ నైపుణ్యానికి సంబంధించిన అంశాల గురించి తెలిపారు. శిక్షణ పొందిన 20 మందిలో ఆరుగురికి ఇండస్ట్రీ గుర్తింపు పొందిన సర్టిఫికెట్లు అందించారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్ (హెల్త్, ఎన్‌యూహెచ్‌ఎం) పంకజా, సూపరింటెండింగ్ ఇంజనీర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న టీచర్లు, విద్యార్థినులు



గాజులరామారం జెడ్పీహెచ్ఎస్‌లో...

విద్యా సంస్థల్లో బతుకమ్మ సంబురాలు

నిజాంపేట/జీడిమెట్ల/గాజులరామారం/కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో బతుకమ్మ సంబురాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాలలకు ఈనెల 22 నుంచి దసరా సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో శనివారమే వేడుకలను నిర్వహించారు. విద్యార్థినులు, టీచర్లు కలిసి తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. బతుమ్మలను ఒకచోటకు చేర్చి పూజలు చేశారు. బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆట పాటలతో సందడి చేశారు.



చింతల్ అక్షర ఇంటర్నేషనల్ పాఠశాలలో ..



బహదూర్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



సీసీ రోడ్డును ప్రారంభించిన కొలన్ హన్మంత్‌రెడ్డి

మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హన్మంత్‌రెడ్డి

నిజాంపేట, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట కార్పొరేషన్ 2వ డివిజన్‌లోని శ్రీవిజయదుర్గా నగర్‌కాలనీ (జీపీ ఆర్ లేఅవుట్)లో రూ.38 లక్షలు వెచ్చించి నిర్మించిన సీసీ రోడ్డును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాలనీలో రోడ్డు సరిగా లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కాలనీవాసులు తనకు దృష్టికి తీసుకురావడంతో అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించి రోడ్డు వేయించామన్నారు. కాలనీల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హన్మంత్ రెడ్డిని శాలువాతో సన్మానించి కృతజ్ఞలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎంసీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి, 2వ డివిజన్ అధ్యక్షుడు వీరబాబు, కమిటీ అధ్యక్షులు అంబారెడ్డి, స్థానిక కాలనీ వాసులు రాఖేష్‌రెడ్డి, మురళీ, రవీందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఆదిరెడ్డి, ఏపీ రెడ్డి పాల్గొన్నారు.



కబ్జా అయిన భూమి వివరాలను ఆర్‌డీఓను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ మనుచౌదరి

ఏపీఎస్‌ఎఫ్‌సీ భూముల కబ్జాపై సమగ్ర నివేదిక

●అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి

గాజులరామారం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గాజులరామారంలోని సర్వే నంబర్ 307లో గల ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎఫ్‌సీ) భూములను శనివారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి పరిశీలించారు. మిథిలానగర్ నుంచి మొదలుకొని రావినారాయణరెడ్డినగర్ వరకు విస్తరించి ఉన్న ఏపీఎస్ఎఫ్‌సీ భూములు కబ్జాకు గురవుతున్న నేపథ్యంలో కలెక్టర్ వాటిని పరిశీలించారు.ఈ భూములకు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించి, ఈ భూముల్లో ఎన్ని ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. ఎవరు కబ్జా చేశారు, ఎన్నేళ్లుగా కబ్జాలో ఉన్నారు అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కబ్జా అయ్యాక మిగిలిన భూమి ఎంత, దాని పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ఈ భూములకు సంబంధించి సమగ్ర నివేదిక ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్‌డీఓ శ్యామ్‌ప్రకాష్, కుత్బుల్లాపూర్ తహసీల్దార్ సుజాత, ఆర్ఐ కలీమ్ ఉన్నారు.

ఆర్థిక సాయం అందించేందుకు కృషి

● బైరాన్ చెరువు గుడిసెవాసులకు తహసీల్దార్ హామీ

నిజాంపేట, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బాచుపల్లిలోని బైరన్ చెరువుకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో పక్కన ఉన్న పేదల గుడిసెల్లోకి నీరు చేరడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్ మున్సిపల్ ఆర్ఓ రమేష్‌తో కలిసి శనివారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ నివాసముంటున్న పేదలను వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ గుడిసెలు వేసుకొని ఎన్నో ఏళ్లుగా 40 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులోకి భారీగా చేరిన వరద నీరు పది గుడిసెల్లోకి రావడంతో తామంతా పక్క గుడిసెల్లో తల దాచుకుంటున్నామని బాధితులు తెలిపారు. మీ సమస్యను జిల్లా అధి కారుల దృష్టికి తీసుకున్న ఆర్థిక సాయం అందించేందుకు ప్రయత్నిస్తానని తహసీల్దార్ వారికి హామీ ఇచ్చారు.



బైరన్ చెరువు గుడిసె మాట్లాడుతున్న బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్



రోడ్డుపై ఉన్న మట్టి

రోడ్డు వేశారు.. మట్టి తొలగించడం మరిచారు!

గాజులరామారం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి):నూతన రోడ్డు నిర్మాణం కోసం రోడ్డును తవ్వించిన అధికారులు మట్టిని అక్కడే వదిలేయడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గాజులరామారం డివిజన్ దేవేందర్‌నగర్‌లోని కుత్బుల్లాపూర్ మండల కార్యాలయం సమీపంలో రోడ్డుపై మట్టిని తవ్వి పక్కనే గుట్టగా వేశారు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాగానే మట్టిని తొలగించాల్సిన అధికారులు నెల రోజులైనా మట్టిని అక్కడి నుంచి తొలగించలేదు. దీంతో రాత్రి వేళలో రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జీడిమెట్ల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): 'స్వస్థనారీ, సశక్త్‌పరివార్ అభియాన్‌ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సుభాష్‌నగర్ మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి కోరారు. శనివారం సూరారం కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో 'స్వస్థ నారీ, సశక్త్‌పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ పథకం కింద 15 రోజుల పాటు దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఇతర ఆరోగ్య కేంద్రాల్లో పెద్దఎత్తున ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తారని, మహిళలతోపాటు అందరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కార్యక్రమ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. వైద్యాధికారి డాక్టర్ శరనాజ్, డాక్టర్ అంజలి, మాధురి, బి.రమేష్, రాజేశ్వరి పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ, హెచ్ఎంటీల మధ్య స్థల వివాదం

● 1.13 ఎకరాల స్థలంలో భవన నిర్మాణానికి విద్యుత్ అధికారుల నిర్ణయం

● ఆ స్థలం తమదంటూ ప్రహరీ పనులను అడ్డుకున్న హెచ్ఎంటీ పరిశ్రమ అధికారులు

● పోలీసు బందోబస్తుతో పనుల కొనసాగింపు



ప్రహరీ నిర్మాణం కోసం తీసిన గొయ్యి ఇదే

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఉన్న 1.13 ఎకరాల ఖాళీ స్థలంలో విద్యుత్ శాఖకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు, కండక్టర్లు, ఇతర పరికరాల స్టోర్ భవన నిర్మాణానికి స్థానిక అధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపగా, సుమారు రూ.60 లక్షల నిధులను మంజూరు చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో శనివారం ఉదయం సదరు స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించేందుకు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించగా హెచ్ఎంటీ పరిశ్రమ అధికారులు, సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. ఇది తమ పరిశ్రమ స్థలమని ప్రహరీ నిర్మాణ పనులను అడ్డుకున్నారు. దీంతో విద్యుత్ అధికారులు జీడిమెట్ల పోలీసుల బందోబస్తు నడుమ పనులను కొనసాగించారు. కాగా, హెచ్ఎంటీ పరిశ్రమ ఉన్నతాధికారులు అందుబాటులో లేరని, వారు వచ్చిన తర్వాత ఇరు వర్గాల అధికారులు చర్చలు జరుపుతారని స్థానిక అధికారులు అంటున్నారు. ఇలా ఉండగా, తమ స్థలాన్ని ఆక్రమించారని పేర్కొంటూ హెచ్ఎంటీ పరిశ్రమ అధికారులు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.



ఎమ్మెల్యేను కలిసిన గాంధీనగర్ పారిశ్రామికవాడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

ప్రజా సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని దండమూడి ఎన్‌క్లేవ్‌లో ఆయన నివాసము వద్ద కుత్బుల్లాపూర్‌కు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘం సభ్యులు ఆయనను కలిసి కాలనీలోని సమస్యలపై వినతి పత్రాలు అందించడంతో పాటు నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. గాంధీనగర్ పారిశ్రామికవాడ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రావు, సభ్యులు జగదీశ్వర్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ఎల్ఓసీలను అందజేస్తున్న కూన శ్రీశైలంగౌడ్

పేదల వైద్యానికి సీఎం సహాయ నిధి అండ

జీడిమెట్ల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజల వైద్య చికిత్సలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఇటీవల అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందిన ఈగ కిష్టయ్య, ఈగ రమ, మాదాసు విజయ, బాలమల్లేష్‌యాదవ్, రూపవతి, కృష్ణవేణి, రమాదేవీల వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయం ఎల్ఓసీ పత్రాలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, ఆంజనేయులు, అంజియాదవ్, బాలకృష్ణారెడ్డి, ఆరీఫ్, మక్బూల్, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉడ్ కాలనీవాసులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

కాలనీల అభివృద్ధికి కృషి: మైనంపల్లి

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని ఉడ్ కాలనీ, వైష్ణవి, అపర్ణ కాలనీల్లో నెలకొన్న సమస్యలను ఆయా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఇటీవల ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీరోడ్లకు నిధులు మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో ఉడ్ కాలనీవాసులు ఆయనను శనివారం కలిసి శాలువాతో సత్కరించారు. త్వరలోనే కాలనీల్లో ఆయన పనులు ప్రారంభించేందుకు తాను శంకుస్థాపనలు చేస్తానని వారికి మైనంపల్లి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు వెంకటరెడ్డి, రవీందర్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.



సేవాపక్షం కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకుడు ఎంఎస్‌వాసు తదితరులు

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

జీడిమెట్ల,సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వ్యాధుల బారిన పడకుండా ఉండేదుకు ప్రజలంతా తమ నివాస పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు ఎంఎస్ వాసు కోరారు. బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా శనివారం సుభాష్‌నగర్ డివిజన్‌లోని సుభాష్‌నగర్‌లోని ఏకాంబరేశ్వరస్వామి ఆలయ సమీపంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి మురుగు కాలువను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల సత్తిబాబు, డివిజన్ అధ్యక్షుడు శాంపూర్ విజేందర్‌రెడ్డి, యనమదల గిరిబాబు, విఘ్నేష్, సత్యనారాయణ, భద్రయ్య, చిన్నస్వామి, రామ్ నాయుడు, దొర్రై, బాబ్జి పాల్గొన్నారు.



ప్రమాదానికి గురైన బస్సులు

ఆగి ఉన్న బస్సును ఢీకొన్న మరో బస్సు

●19 మంది కార్మికులకు స్వల్ప గాయాలు

దుండిగల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కార్మికులను తీసుకొని పరిశ్రమలకు వెళ్తున్న బస్సును వెనుక నుంచి మరో కంపెనీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు బస్సుల్లో ఉన్న 45 మంది కార్మికుల్లో 19 మంది స్వల్పంగా గాయపడ్డారు. వీరిని వెంటనే 108 అంబులెన్స్‌లో పేట్‌బషీరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. స్వల్పగాయాలతో అందరూ ప్రమాదం నుంచి గాయపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. శనివారం ఉదయం దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాగిళ్లాపూర్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. బొంతపల్లిలో ఉన్న హానర్ కంపెనీకి చెందిన బస్సులో శనివారం 20 మంది కార్మికులను ఎక్కించుకొని వెళ్తూ గాగిళ్లాపూర్ చివరిలో స్నైడర్ కంపెనీ ముందు డ్రైవర్ బస్సును నిలిపాడు. అదే సమయంలో 25 మంది కార్మికులతో నగరం నుంచి గుమ్మడిదల ప్రాంతంలో ఉన్న ఎంఎస్ఎన్ కంపెనీకి వెళ్తున్న బస్సు డ్రైవర్ ముందు ఆగి ఉన్న హానర్ కంపెనీ బస్సును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఎంఎస్ఎన్ కంపెనీకి చెందిన 15 మంది కార్మికులు, హానర్ కంపెనీకి చెందిన నలుగురు కార్మికులు గాయపడ్డారు. ఈ హఠాత్ పరిణామంతో కార్మికుల ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. వెంటనే తోటి కార్మికులు, స్థానికులు 108 కు సమాచారం అందించగా, 108 వాహనాల్లో క్షతగాత్రులను పేట్‌బషీరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి చేర్పించారు. ఎవ్వరికీ ప్రాణాపాయం లేదని, కొందరికి తల, ముఖం, చేతులకు చిన్న చిన్న గాయాలైనట్టు తెలిసింది.